# పాలకుర్తి వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయలగ వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 08 | 10.09.2025 | బుధవారం | పేజీలు : 02




## భారత ఉప రాష్ట్రపతిగా
# సీపీ రాధాకృష్ణన్

పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి: తమిళనాడు నేత సీపీ రాధాకృష్ణన్ భారత ఉప రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 781 మంది సభ్యులకుగాను 767 మంది పార్లమెంట్ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాధాకృష్ణన్ కు 452 ఓట్లు, సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపొందారు. కమలం పార్టీకి దశాబ్దాలుగా సేవలు అందించిన చరిత్ర ఆయనకు ఉంది. పార్టీకి అత్యంత నమ్మకస్తుడిగానూ పేరుంది. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో నిలువగ.. ఆయన అందరూ ఊహించినట్లుగానే విజయం సాధించారు. 1957లో జన్మించిన ఆయన.. కాలేజీ సమయంలో టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ గా నిలిచారు. పుదుచ్చేరి, తెలంగాణ, మహారాష్ట్ర గవర్నర్ గానూ రాధాకృష్ణన్ పనిచేశారు.

## ముందులు, చికిత్స లేని వైద్యం ఇది..

- ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా




2 లో




## ఫొటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన
# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ : హైదరాబాదులో ఈనెల 19, 20, 21 తేదీల్లో నిర్వహించే ఫొటో ఎక్స్పో పోస్టర్ ను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మంగళవారం పాలకుర్తిలో ఆవిష్కరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్ సైతం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేతో ఆవిష్కరించారు. ఫోటో ఎక్స్పో లతో ఫోటోగ్రాఫర్లకు నైపుణ్యాలు పెరుగుతాయని, కాలానికి అనుగుణంగా మారుతున్న నైపుణ్యాలను అందిపుచ్చుకొని ఫోటోగ్రాఫర్ గా రాణించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అంకితభావం, క్రమశిక్షణ, నైపుణ్యాలు కలిగిన ఫోటోగ్రాఫర్లకు ఈ రంగంలో మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ ఎక్స్పోలో పాల్గొని నూతనంగా వస్తున్న ఆవిష్కరణలు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు రాపోలు రాంబాబు, ఉపాధ్యక్షులు గుడికందుల నరేష్, గౌరవ అధ్యక్షులు ఎడవెల్లి వెంకన్న, సీనియర్ ఫోటోగ్రాఫర్లు బొమ్మగాని ప్రదీప్, వర్ధమాన్ శ్రీనివాస్, రమణ, సురేష్, శివ ప్రసాద్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## కాళోజీకి
# సీఎం నివాళి

పాలకుర్తి వాణి, హనుమకొండ : పద్మవిభూషణ్, ప్రజాకవి, స్వర్గీయ కాళోజీ నారాయణ రావు జయంతిని దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం నిర్వహించారు. సీఎం నివాసంలో మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీలతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు బయలుదేరారు.



# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం




పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్: పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన పన్నీరు నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. 199798 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన తోటి స్నేహితులు అతని కుటుంబ సభ్యులకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి వారు బాసటగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి పన్నీరు వెంకన్న, మృతుడి కుమారుడు, కుమార్తె, తోటి స్నేహితులు ఇండ్ల సునీత, ముతోజు రాజు, సలేంద్ర సోమన్న, బెల్లి యుగేందర్, కమ్మ గాని మధు, కమ్మగాని అశోక్, ఆవిరినేని పోతన రావు, పెద్దూరి ఎలేందర్, ఎండి మా అశోక్, కమ్మగాని కుమార్, యాకూబ్ నాయక్, నాయిని కరుణాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మందులు, శస్త్రచికిత్స లేని వైద్యం పిజియోథెరపీ

### -కలెక్టర్ రిజ్వాన్ భాషా



**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :** ఫిజియోథెరపీ అంటే మందులు శస్త్రచికిత్స లేకుండా కేవలం శరీర వ్యాయామాలు, కదలికలు, ప్రత్యేక పరికరాల సహాయంతో చేసే చికిత్స అని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. ప్రపంచ పిజియోథెరపి దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డా. మల్లికార్జున్ అధ్యక్షతన.. కలెక్టర్ మాట్లాడారు. ప్రమాదాలలో గాయపడినవారు, పక్షవాతం వచ్చిన వారు, వెన్నునొప్పి, మెడనొప్పి , కీళ్ల నొప్పులతో బాధపడుతున్నవారు, వృద్ధులు, క్రీడాకారుల అందరికీ ఇది అనుగ్రహం లాంటిదన్నారు. రోగి ఆత్మవిశ్వాసాన్ని పిజియోథెరపీ డాక్టర్ పెంచుతారన్నారు. ఇవాల్టి యుగంలో సెడెంటరీ లైఫ్‌స్టైల్ అంటే ఎక్కువగా కూర్చునే జీవనశైలిగా మారిందని తెలిపారు. దేవేందర్ ఆధ్వర్యంలో ఫిజియోతెరపిస్టులు వృద్ధాశ్రమంలో పండ్లు పరికరాలు వస్తువులు పంపిణీ చేశారు.

## తొర్రురులో చెరువు మత్తడి పునరుద్ధరణ

- **హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** పాలకుర్తి మండలం జె.తొర్రురులో నాలుగేళ్లుగా చెరువులో నీరు నిల్వ లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో ఇటీవల ఇరిగేషన్ శాఖ నిధులు రూ.17 లక్షలతో మత్తడి మరమ్మతు పనులు చేపట్టి పూర్తి చేశారు. 4L కెనాల్ నుండి నల్లకుంట మీదుగా నీరు చెరువులోకి చేరగ.. నిండిపోయి పునరుజ్జీవం పొందింది. గ్రామస్థుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే చెరువును సందర్శించారు. గ్రామస్తులతో కలిసి పూజలు నిర్వహించారు. సత్యనారాయణ, కుమారస్వామి, రాఘవరావు, యాకాంతరావు, భాస్కర్, మైసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తికి సేవ్ పాలకుర్తి ఫోరం చేయూత



- **దాతల సహకారంతో తమిళనాడు వ్యక్తికి ప్రయాణ ఛార్జీలు**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** బోర్ వెల్ పనికోసం వచ్చి యాజమాని మోసం చేయడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో పాలకుర్తిలో తమిళనాడుకు చెందిన చంద్రశేఖర్ తిరుగుతున్నాడు. అ వ్యక్తి సేవ్ పాలకుర్తి ఫోరం బాధ్యులకు తారసపడి గోడును వివరించారు. ఆ వ్యక్తికి భోజనం పెట్టించి తన బాగోగులు అడిగి, సొంత ఊరుకు వెళ్లేందుకు దారి ఖర్చులు సమకూర్చారు. ఓ దాత సహకారంతో రూ.2500 లు ప్రయాణ ఛార్జీలు అందించి సేవ్ పాలకుర్తి ఫోరం ఆధ్వర్యంలో ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సేవ్ పాలకుర్తి ఫోరం అధ్యక్షులు గూడూరు లెనిన్ మాట్లాడుతూ.. సేవ్ పాలకుర్తి ఫోరం అభాగ్యులకు అండగా నిలుస్తుందని, ఆపదలో ఉన్న వాళ్లను ఆదుకోవడానికి దాతల సహకారంతో ఎల్లప్పుడూ ముందు ఉంటామన్నారు. ఫోరం ప్రధాన కార్యదర్శి దుంపల సంపత్, సమన్వయకర్త బండిపెల్లి మధు పాల్గొన్నారు.



## పోలీస్ కమిషనరేట్‌లో కాళోజీ జయంతి వేడుకలు

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** ప్రజా కవి కాళోజీ జయంతి ఉత్సవాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కాళోజీ కి నివాళులు అర్పించిన వారిలో అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్ తో పాటు ఏ.ఓ, ఏసీపీలు, ఆర్.ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.



## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రం శివారులోని వాగు నుంచి కొంతమంది అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న పాలకుర్తి పోలీసులు మంగళవారం తెల్లవారుజామున చెన్నూర్రు శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశారు. టక్టర్లతోపాటు నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. కేసులు నమోదు చేశామని పాలకుర్తి ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అండ



**పాలకుర్తి వాణి, హనుమకొండ :** ఆపదలో బాధిత కుటుంబానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అండగా నిలిచారు. హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని చింతగట్టు గ్రామానికి చెందిన మాచర్ల నిహార్ష్ రక్త కణాల సమస్య (ఫ్యాక్టర్ 13 డెఫిషియన్సీ) సమస్యతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి లో చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5,00,000 ఎల్ఓసి కాపీని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నిహార్ష్ తండ్రి మాచర్ల భాస్కర్‌కు అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాచర్లభాస్కర్ దేవి ఎమ్మెల్యే నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు బర్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph :**9866366702**, RNI: TGTEL/25/A2341